


సమావేశంలో మాట్లాడుతున్న మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి

# నూతన ఆవిష్కరణలతో దేశ ఆర్థికాభివృద్ధిలో కీలకపాత్ర పోషించాలి

## ● మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి

**హైదరాబాద్ సిటీ, జూలై 6 (ఆంధ్రజ్యోతి):** నైతికత, నిబద్ధత, నూతన ఆవిష్కరణలతో భారతదేశ ఆర్థికాభివృద్ధిలో కీలకపాత్ర పోషించాలని చార్టర్డ్ అకౌంటెంట్లకు హైదరాబాద్ మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి సూచించారు. నగరంలోని ఓ హోటల్‌లో శనివారం చార్టర్డ్ అకౌంటెండ్ డే ఉత్సవాలను నిర్వహించారు. కార్యక్రమానికి ఎన్వీఎస్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. డిజిటల్ టెక్నాలజీలను అనుసరించి భారతీయ నగరాలను గ్లోబల్ అకౌంట్స్ ప్రాసెసింగ్ హబ్‌లుగా మార్చాలని సూచించారు. ఉన్నతమైన నైతిక ప్రమాణాలు, కఠినమైన ఆడిటింగ్ పద్ధతులను అవలంబించడం ద్వారా అవినీతి, మోసాలను నిరోధించవచ్చని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ప్రాంతీయ పాస్‌పోర్ట్ అధికారి, సీఏ స్నేహజ, చార్టర్డ్ అకౌంటెంట్స్ అసోసియేషన్ పూర్వ అధ్యక్షుడు సీఏ దేవరాజరెడ్డి, సీఏ ఎం.పీ విజయ్‌కుమార్, సీఏ లక్ష్మీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.